# విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

ఆదివారం 14 జనవరి 2024 8 పేజీలు


# సంక్రాంతి శోభ

- రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో పలు చోట్ల క్రీడలు
- సాంస్కృతిక కార్యక్రమాలు
- జిల్లా వ్యాప్తంగా ముగ్గుల పోటీలు
- పొరుగు ప్రాంతాల్లో ఉండే లక్షలాది మంది స్వగ్రామాలకు చేరిక
- పాత స్నేహితులు కలుసుకున్న వేళ
- పండుగకు సిద్ధమైన ప్రత్యేక వంటకాలు
- ఎన్నికల నేపథ్యంలో రాజకీయ రంగు పులుముకుంటున్న సాంస్కృతిక క్రీడా కార్యక్రమాలు

**విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు :** సంక్రాంతి పండుగ తెలుగువారికి అతిపెద్ద పండుగ. జీవన భృతికోసం వివిధ ప్రాంతాలకు వెళ్లిన ఉద్యోగులు, కార్మికులు, సామాన్య ప్రజలు వారివారి స్వగ్రామాలకు చేరుకుని కుటుంబ సమేతంగా మూడు రోజుల పాటు ఆహ్లాదకరంగా జరుపుకునే సంక్రాంతి పండుగ జోష్ గ్రామాల్లో స్పష్టంగా కన్పిస్తుంది. సంక్రాంతి వచ్చిందంటే పల్లె మొదలు నగరాల వరకు కొత్త శోభను సంతరించుకుంటాయి. సంవత్సరం మొత్తం మీద ఎన్ని పండుగలు ఉన్నప్పటికీ తెలుగువారికి అత్యంత ముఖ్యమైనది సంక్రాంతి. అందుకే దీన్ని పెద్ద పండుగ అని పిలుస్తుంటారు. కొత్తగా పెళ్లయిన జంటలతో పాటు కూతుర్లు, అల్లుళ్లు, సొంతూళ్లు, అత్తవారి ఊళ్లకు వెళ్తుంటారు. దీనికి

తోడు సాంస్కృతిక క్రీడ, ముగ్గుల పోటీలు, ఊరూవాడా ఉల్లాసంగా, ఉత్సాహంగా నిర్వహిస్తారు. ప్రతి ఇంటిముంగింట్లో అందమైన రంగువల్లులు తెల్లవారక ముందే హరిలో రంగ హరి అంటూ వచ్చే హరిదాసులు, వివిధ సందడి వాతావరణం నెలకొనివుంటుంది. సంక్రాంతి పండుగ అంటే ప్రత్యేకంగా గుర్తుకొచ్చేది పిండి వంటలు. అందులో అరిసెలతే సింహభాగం. గత వారం నుండి ప్రతి ఇంట్లోను అరిసెలు, చక్రాలు, చెక్కలు, సున్నుండలు వంటి వంటకాల్లో గృహిణులు తలమునకలవుతున్నారు. అయితే నగరాల్లో మాత్రం పలు షాపుల్లో పిండి వంటకాలు తయారు చేసి విక్రయిస్తున్నారు. వాటికి కూడా బాగానే గిరాకి ఉంది. అచ్చమైన తెలుగు వంటకాలు ఈ సంక్రాంతి పండుగకు రుచికరంగా చేసుకోవడం ఆనవాయితీ. ఈ వంటకాలను విదేశాల్లో ఉండే వారికి కూడా ఇక్కడి నుండి వారి తల్లిదండ్రులు, అత్తమామలు పిల్లలకు పంపిస్తుంటారు. గతంతో మిగతా 2 లో ...

## ఏబీఎం ఆస్తుల అక్రమ కొనుగోలు, అమ్మకాలపై ఈడీ, విజిలెన్స్ తనిఖీ

ఏ.బీ.ఎం స్కూల్ డైరెక్టర్ చిలక సల్మాన్ రాజ్, కరస్పాండెంట్ చల్లగాలి జోబ్‌పాల్ వెల్లడి

**విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ :** ఏ.బీ.యం. ఆస్తుల అక్రమ రిజిస్ట్రేషన్లు, అక్రమ కట్టడాలపై ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉన్న, మార్కాపురం, బేస్తవారిపేట, ఒంగోలు, తదితర పట్టణాల్లో ఉన్న ఏ.బీ.ఎం మిషనరీ ఆస్తుల అక్రమ కొనుగోలు, అమ్మకాల కార్యకలాపాలపై ఈ.డి, విజిలెన్స్, తనిఖీలు ప్రారంభమయ్యాయని మార్కాపురం ప్రముఖ న్యాయవాది, ఏ.బీ.యం. హైస్కూల్ డైరెక్టర్, చిలక సాల్మన్‌రాజు, ఏ.బీ.ఏం. హై స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ చల్లగాలి జోబ్ పాల్ ఒక ప్రకటనలో తెలియజేశారు. మార్కాపురం ఏ.బీ.ఎం హై స్కూల్ నందు గత సంవత్సరంలో మిగతా 2 లో ...

## కోడి పందేలు, జూదం నిషేధం

ఎస్పీ వకుల్ జిందాల్

**విశాలాంధ్ర - బాపట్ల :** కోడి పందాలు, గుండాట, జూదం నిర్వహించుట నిషేధమని అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. జిల్లా ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాల మేళవింపుతో కుటుంబ సభ్యులు మిగతా 2 లో ...


మంత్రులు పొన్నం, జూపల్లిలను కలిసిన ఏలూరి 4 లో..

వైసీపీలో వీడని ఉత్కంఠ 5 లో..

నవరత్నాల పేరుతో నయవంచన : గొట్టిపాటి 7 లో..


## సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే బుర్ర

**విశాలాంధ్ర-పామూరు :** మండల వైసీపీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ముగ్గుల పోటీలకు భారీ స్పందన లభించింది. పట్టణంలోని ఆర్ అండ్ బి గ్రౌండ్‌లో జరిగిన ముగ్గుల పోటీలకు 350 మంది పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ దంపతులు పాల్గొన్నారు. ముందుగా మాజీ సర్పంచ్ డివి మనోహర్ ఆధ్వర్యంలో సంక్రాంతి సాంప్రదాయ బద్ధంగా గోవు పూజ, భోగి మంటలు, కోడి పందాలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే బుర్ర దంపతులు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ముగ్గులలో పోటీలలో మొదటి బహుమతి ఎల్ఈడి కలర్ టీవీ ఎంపీపీ గంగసాని లక్ష్మి హుస్సేన్‌రెడ్డి విజేత కె శారదకు అందజేశారు. రెండవ బహుమతి ఫ్రిజ్ సింగల్ విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత రాంబాబు విజేత వి బుజ్జమ్మ కు, మూడవ బహుమతి మిగతా 2 లో ...

## ప్రసాదరావు ప్రజా పరిచయ వేదిక సక్సెస్

- క్రిస్టయన్ భవన్‌లో పోటెత్తిన జనం
- ప్రసాదరావును చూసేందుకు కదిలిన పల్లెలు
- స్థానికుడు కావటంతో అందరిచూపు ఆయన వైపు
- ఉత్సాహంతో కేరింతలతో పట్టణంలో భారీ ర్యాలీ
- మా నాయకుడే ప్రసాదరావు అంటూ నినాదాలు
- ప్రసాదరావు సేవలు కొనియాడిన టీడీపీ నాయకులు

విశాంత్ర ఐఆర్ఎస్ దగ్గుమళ్ల ప్రసాదరావు బాపట్ల పట్టణంలో నిర్వహించిన ప్రజా పరిచయ వేదిక గ్రాండ్ సక్సెస్ అయ్యింది. బాపట్ల పార్లమెంట్ స్థానానికి టికేట్ ఆశిస్తున్న ప్రసాదరావును చూసేందుకు బాపట్ల పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో ఉన్న పల్లెలు నుంచి ప్రజలు బాపట్ల పట్టణంకు పోటెత్తారు. బాపట్ల పట్టణం అంతా ప్రసాదరావు ప్లెక్సీలతో నిండిపోయాయి. శనివారం ఉదయం ప్రసాదరావుకు బాపట్ల-గుంటూరు రోడ్డులోని బ్రిడ్జి వద్ద ప్రసాదరావుకు అభిమానులు గజమాలతో స్వాగతం పలికారు. వేల మందితో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ప్రసాదరావును టీడీపీ జనసేన పార్టీ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు గజమాలలతో దృశాలువాలతో ఘనంగా సత్కరించారు.

- విశాలాంధ్ర - బాపట్ల :

2లో

## సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే బుర్ర

(మొదటిపేజీతరువాయి)

గ్రైండర్ పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్ విజేత టీ శ్రీలక్ష్మికి, నాలుగవ బహుమతి మిక్సీ ఏఎంసి వైస్ చైర్మన్ షేక్ చాంద్ బాషా విజేత మేకల జ్యోతికి, ఐదవ బహుమతి డ్రెస్సింగ్ టేబుల్ మండల సచివాలయం కన్వీనర్ షేక్ ఖాదర్ భాష విజేత సిద్ధవటం శిరీష కు అందజేశారు. పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సిలేషన్ బహుమతి కింద చీరను ఎమ్మెల్యే బుర్ర మధుసూదన యాదవ్ దంపతుల చేతుల మీదుగా అందజేశారు.

## కోడి పందేలు, జూదం నిషేధం

(మొదటిపేజీతరువాయి)

బంధుమిత్రులతో కలిసి జరుపుకునే సంక్రాంతి నూతన వెలుగులను సంతోషాలను నింపాలని ఎస్పీ ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ ముసుగులో కోడి పందాలు, గుండాట, జూదం నిర్వహించుట నిషేధమని, గతంలో కోడిపందాలు నిర్వహించిన, ఆడిన వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు.జిల్లాలో గతంలో కోడిపందాలు నిర్వహించిన ప్రాంతాలలో, అనుమానిత ప్రదేశాలలో గస్తీ నిర్వహిస్తున్నామని, ఇప్పటికే ప్రభావిత గ్రామాలలో పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేశామన్నారు.ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి కోడి పందాలు, గుండాట, జూదం కోడి పందాలలో పాల్గొన్న, నిర్వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

## ఏబీఎం ఆస్తుల అక్రమ కొనుగోలు, అమ్మకాలపై ఈడి, విజిలెన్స్ తనిఖీ

(మొదటిపేజీతరువాయి)

వివిధ పాఠశాలలకు అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులను ట్రాన్స్ఫర్ చేస్తూ అదే విధంగా స్కూలు మూసివేయాలని దురుద్దేశంతో పిల్లలు లేరని, స్కూలు పడిపోయే స్థితిలో ఉన్నదంటూ, కాబట్టి స్కూలు మూసివేయడం జరుగుతుందని విద్యాశాఖ అధికారులు పెట్టుకున్న కేసును ప్రొసీడింగ్స్ హైకోర్టు వారు కేసు కొట్టేశారని కొట్టివేయడం జరిగిందని, ఈ కేసు విద్యార్థికారులకు మరియు మిషనరీ ఆస్తుల అమ్మకాలు కొనుగోలు చేసిన వారికి హైకోర్టు తీర్పు చెంపపెట్టు లాంటిదని అన్నారు. అంతేకాకుండా మార్కాపురం ఏ.బీ.ఎం హై స్కూల్ అదే ఉపాధ్యాయులతో పిల్లలను చేర్చుకొని పాఠశాలను అభివృద్ధి చేయాలని హైకోర్టు వారు డబ్ల్యూ పి/6700-2023 ఆర్డర్ మంజూరు చేశారని మార్కాపురం ప్రముఖ న్యాయవాది ఏ.బీ.ఎం హై స్కూల్ డైరెక్టర్ చిలక సల్మాన్ రాజు మరియు ఏ.బీ.ఎం హై స్కూల్ కరస్పాండెంట్ చల్లగాలి జోబ్ పాల్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## కోడి కత్తి శీను కేసులో జగన్ కోర్టుకు వచ్చి సాక్షం చెప్పాలి

- నీలం నాగేంద్ర డిమాండ్

**విశాలాంధ్ర-ఒంగోలు:** దళితుల మేనమామ జగన్ కోడి కత్తి శీను కేసు లో కోర్టు కు వచ్చి సాక్షం చెప్పాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్ర రావు డిమాండ్ చేశారు.కోడి కత్తి శీను దళితుడు కాబట్టే ప్రతిపక్షాలు పెదవిప్పకుండ జగన్‌తో కుమ్మక్కయారన్నారు. 2018 నవంబర్ 25 నుండి సుమారు 5 సంవత్సరాల రెండు నెలల 18 రోజులగ జగన్ పుణ్యాన జైలులో ఉన్న జనపల్లి శ్రీనివాస్ ను జైలు నుంచి విడుదల చెయ్యాలన్నారు. ఈ కేసు విచారణ జరిపితే 2 సంవత్సరాలకంటే ఎక్కువ శిక్ష పడదని న్యాయవాదులు చెప్తున్నారన్నారు. కానీ ఈ కేసు లో కోర్టు విచారణ కు రాకుండా జగన్ జగన్ స్టే తెచ్చుకోవడం వెనుక నిజమైన రాజకీయ కుట్ర ఉందన్నారు. రాజకీయ ప్రముఖులకు వైట్ కాలర్ క్రిమినల్స్‌కు ఆర్థిక దోపిడీ దారులకు కేసులను లంచ్ మోషన్, హౌస్ మోషన్ పేరిట ఎమర్జెన్సీగా విచారించే న్యాయ స్థానాలు దళితుడైన కోడి కత్తి శీను కేసు ను ఐదేళ్లు దాటినా బెయిలు కూడా ఇవ్వకపోవడం మనువాద న్యాయానికి నిదర్శనం అన్నారు. దళిత సంఘాల నాయకులు చప్పిడి వెంగలరావు, కెవిపిస్ రఘురామ్, ఎమ్మార్పీఎస్ జంద్రా జూపల్లి ఆంజనేయులు, మాల మహానాడు దార అంజయ్య, తాని కొండ ఆనంద్ గంటా సుబ్బారావు, గద్దల శివాజీ పాల్గొన్నారు.

# ప్రసాదరావు ప్రజా పరిచయ వేదిక సక్సెస్

- క్రిస్టియన్ భవన్‌లో పోటెత్తిన జనం
- ప్రసాదరావును చూసేందుకు కదిలిన పల్లెలు

**విశాలాంధ్ర - బాపట్ల :** విశాంత్ర ఐఆర్ఎస్ దగ్గుమళ్ల ప్రసాదరావు బాపట్ల పట్టణంలో నిర్వహించిన ప్రజా పరిచయ వేదిక గ్రాండ్ సక్సెస్ అయ్యింది. బాపట్ల పార్లమెంట్ స్థానానికి టికెట్ ఆశిస్తున్న ప్రసాదరావును చూసేందుకు బాపట్ల పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో ఉన్న పల్లెలు నుంచి ప్రజలు బాపట్ల పట్టణంకు పొటెత్తారు. బాపట్ల పట్టణం అంతా ప్రసాదరావు ఫ్లెక్సీలతో నిండిపోయాయి. శనివారం ఉదయం ప్రసాదరావుకు బాపట్ల-గుంటూరు రోడ్డులోని బ్రిడ్జి వద్ద ప్రసాదరావుకు అభిమానులు గజమాలతో స్వాగతం పలికారు. అక్కడ నుంచి ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లతో భారీ ర్యాలీగా చీలు రోడ్డు సెంటర్ పాత బస్టాండ్ వరకు చేరుకుని నంద మూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ నుంచి జమ్ములపాలెం ఫ్లైఓవర్ వద్ద ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళలు, యువత దారి పొడవున నినాదాలు చేస్తూ ప్రసాదరావుతో క్రిస్టియన్ భవన్ స్థబాస్థలికి చేరుకున్నారు. వేల మందితో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ప్రసాదరావును టీడీపీ జనసేన పార్టీ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు గజమాలలతో దృశాలువాలతో ఘనంగా సత్కరించారు.

- ప్రజా పరిచయ వేదికపై నుంచి దగ్గుమళ్ల ప్రసాదరావు మాట్లాడుతూ సమాజంలో సేవ చేసేందుకు టీడీపీ పార్టీ ద్వారా రంగ ప్రవేశం చేయటం ఆనందంగా ఉందన్నారు. టీడీపీలో వచ్చేందుకు నాకు సలహాలు అందించి ఉత్సాహాన్ని నింపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు అని పరిపాలన దక్షత, ముందు చూపు ఉన్న నేతగా గుర్తించి ప్రజలకు తన వంతుగా సేవ చేయాలనే ఉద్దేశ్యంతో క్రమశిక్షణ కలిగిన టీడీపీ నుంచి అవకాశం ఇచ్చే ఎంపీ స్థానానికి పోటీ చేస్తానని తెలిపారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి అనే విషయంలో చంద్రబాబు చేసిన కృషి రాష్ట్ర ప్రజలకు గుర్తు ఉంటుందన్నారు. 20 ఏళ్ల క్రితమే చంద్రబాబు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సాంకేతిక అవసరమని గుర్తించి సాఫ్ట్‌వేర్ రంగాన్ని హైద్రాబాద్‌కు తీసుకు వచ్చారని తెలిపారు. బాపట్ల పార్లమెంట్ పరిధిలోని పర్చూరు నియోజకవర్గం చింతగుంపల గ్రామానికి చెందిన వ్యక్తిగా తన స్వంత పార్లమెంట్‌లో ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో రాజకీయ రంగ ప్రవేశం చేయాలను కున్నట్లు తెలిపారు. బాపట్ల నియోజకవర్గం ఖాజీపాలెం గ్రామంలో తాము పుట్టిన గ్రామమని కుటుంబీకులు వృత్తిరీత్యా చింతగుంపల గ్రామానికి వెళ్లారని తెలిపారు. బాపట్ల పార్లమెంట్ పరిధిలోని అన్నీ నియోజకవర్గంలో మంచి పరిచయాలు స్నేహితులు, కుటుంబీకులు ఉన్నారని ఇక్కడే తాను సేవ చేయలనే కృతనిశ్చయంతో రాజకీయ రంగ ప్రవేశం చేయనున్నట్లు తెలిపారు. రైతులు, దళితుల సమస్యలతో పాటు పారిశ్రామిక రంగాల్లో ఉన్న సమస్యలకు పరిష్కారం దిశగా అడుగులు వేసి ప్రజలకు ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. వ్యాపార రంగాల్లో తాను ముందు ఉన్నానని నా కుటుంబం నా జీవితం ఉన్నత స్థితిలో ఉందని వాటి అన్నిటినీ వదిలి ప్రజలకు మంచి సేవ చేయాలని రానున్నట్లు తెలిపారు. వ్యవసాయ ప్రాంతంగా పేరున్న బాపట్ల పార్లమెంట్‌లో వ్యవసాయ, పత్తి, శనగ, పొగాకు, మిర్చి సాగు చేస్తుంటారని తెలిపారు. శనగ రైతులకు గత మూడేళ్లగా గిట్టుబాటు ధర రాలేదని ఏ ప్రజాప్రతినిధి కూడా ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్లలేదన్నారు. జిల్లాలో సముద్రతీరం ఎక్కువగా ఉందని కానీ పరిశ్రమలు ఏమీ లేకపోటం శోచనీయం అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఆర్థిక విషయాలను చట్ట సభల్లో ప్రశ్నించి పరిష్కారం చూపనున్నట్లు తెలిపారు. టీడీపీ తనకు అవకాశం ఇస్తే ప్రజలకు ఊహించనిదానికంటే ఎక్కువగా సేవ చేస్తానని వాగ్దానం చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవతోటి సుందరరావు మాట్లాడుతూ బాపట్లలో ఎంపీగా పోటీ చేసిన నాయకులు గెలిచిన తరువాత ఎక్కడ ఉంటారో ఏమీ చేస్తారో కూడా తెలియని పరిస్థితి నెలకొందన్నారు. స్థానికుడైన దగ్గుమళ్ల ప్రసాదరావును ఎంపీగా గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉందన్నారు. ఎంతో మంది వస్తున్నారు పోతున్నారని స్థానికుడైన ప్రసాదరావు సేవలు మన బాపట్ల పార్లమెంట్‌కు అవసరమని తెలిపారు. జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన శ్రీమన్నారాయణ, బాపట్ల పార్లమెంట్ పరిధిలోని బాపట్ల, చీరాల, వేమూరు, రేపల్లె, అద్దంకి,పర్చూరు, సంతనూతలపాడు నియోక వర్గాలోని పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సంక్రాంతి శోభ

(మొదటిపేజీతరువాయి)

పోలిస్తే ఈ సారి నిత్యావసర వస్తువుల ధరలు కూడా బాగానే పెరిగాయి. అయినప్పటికీ అప్పయినా చేసి పండుగను జరుపుకునేందుకు అందరూ సిద్ధమవుతున్నారు. సాధారణంగా సంక్రాంతి సమయంలో సినిమాలపై ప్రేక్షకులకు, ఫ్యాన్స్‌కు ఆసక్తి ఎక్కువగా ఉంటుంది. ఈ పండుగకు నాలుగు కొత్త సినిమాలు జోష్ నందిడి చేయనుంది. మహేష్ బాబు నటించిన గుంటూరు కారం, సంజూ నటించిన హనిమాన్, వెంకటేష్ నటించిన సైంధవ, నాగార్జున నటించిన నాసామిరంగ వంటి సినిమాలు సంక్రాంతి బరిలో నిలిచాయి. ఇప్పటికే రిలీజైన రెండు కొత్త సినిమాలు జోష్ కన్పిస్తుంది. ఇక వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో జరిగే ఎడ్ల పోటీలు, క్రికెట్, కబడ్డీ, బ్యాట్మింట తదితర రాష్ట్ర స్థాయి పోటీలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. దర్శిలో జనసేన పార్టీ నాయకులు గరికపాటి వెంకట్ మరోపక్క మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలు జనాలను బాగా ఆకట్టుకున్నాయి. మరోపక్క కొత్తపట్నంలో ఎడ్ల పోటీలు ఘనంగా నిర్వహించనున్నారు. ఇక క్రికెట్, ముగ్గుల పోటీలు, బ్యాడ్మింటన్, కబడ్డీ పోటీలు ప్రతి పల్లెల్లోను మూడు రోజుల పాటు కోలాహలంగా నిర్వహించడం వారికి బహుమతులు ఇవ్వడం వంటి కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి. మూడు రోజుల పాటు ముచ్చటగా జరుపుకునే సంక్రాంతి పండుగ కోసం హైదరాబాదు, బెంగుళూరు, విశాఖపట్నం, చెన్నై, తమిళనాడు వివిధ రాష్ట్రాల్లో ఉద్యోగ ఉపాధి పనుల్లో ఉంటున్న దాదాపు లక్ష మందికి పైగా వారివారి స్వగ్రామాలకు, జిల్లాకు తరలివస్తున్నారు. ఈ మూడు రోజుల పాటు సంక్రాంతి శోభ సంతరించుకోనుంది.

## పొగాకు బ్యారన్ దగ్ధం

**- 10 లక్షల నష్టం**

**విశాలాంధ్ర-పామూరు** : పొగాకు బ్యారన్ దగ్ధమైన సంఘటన మండలంలోని కంబాలదిన్నె పంచాయతీ రజాసాహెబ్ పేటలో శనివారం ఉదయం చోటు చేసుకుంది. యరగొర్ల మల్లికార్జున పొగాకు బ్యారన్‌లో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో పొగాకు, ఇతర సామాగ్రి దగ్ధమయింది.దాదాపు పది లక్షల ఆస్థి వరకు నష్టం జరిగిందని బాధితుడు మల్లికార్జున్ వాపోయారు.

## వెలిగండ్ల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**విశాలాంధ్ర-వెలిగండ్ల** : సంక్రాంతి పండగ ప్రజలలో కొత్త ఆశలను రేకెత్తించి ఈ సంవత్సర కాలం పాటు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు ప్రజలు ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు వెలిగండ్ల టిడిపి మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ప్రతి కుటుంబంలో భోగభాగ్యాలను సుఖసంతోషాలను నింపాలని ఆకాంక్షించారు.టీడీపీ అధిష్టానం ఆదేశాల మేరకు కనిగిరి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి సూచనలతో పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు కార్యకర్తలు అనుసరించాలని కోరారు.

## భోగి, సంక్రాంతి, కనుము శుభాకాంక్షలు

**విశాలాంధ్ర-హనుమంతునిపాడు** : కనిగిరి నియోజకవర్గ ప్రజలకు హనుమంతునిపాడు మండల ప్రజలకు రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ముప్పా రంగసాయి యాదవ్ "భోగి" సంక్రాంతి" కనుము" పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రంగసాయి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలందరూ తమ కుటుంబా లు సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర తెలుగు యువత కార్య దర్శి ముప్పా రంగసాయి యాదవ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**విశాలాంధ్ర-హనుమంతునిపాడు** : కనిగిరి నియోజకవర్గ ప్రజలకు , హనుమంతునిపాడు మండల ప్రజలకు టీడీపీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి "భోగి" సంక్రాంతి" కనుము" పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ప్రజలందరూ తమ కుటుంబాలు సుఖ సంతోషాలతో గడపాలని హెచ్‌ఎంపాడు టీడీపీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## మెల్విన్ జోన్స్‌కు ఘన నివాళి

**విశాలాంధ్ర-కురిచేడు** : స్థానిక రాఘవేంద్ర స్కూల్ ఆవరణలో లైన్స్ పితామహుడు మెల్విన్ జోన్స్ జయంతి సందర్భంగా శనివారం లైన్స్ క్లబ్ అధ్యక్షులు వివి రమణరావు ఆధ్వర్యంలో మేల్ విన్ జోన్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లైన్స్ పితామహుడు జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో కెల్లా అతి పెద్ద సంస్థ లైన్స్ క్లబ్ సంస్థ అని ఈ లైన్స్ ద్వారా సమాజానికి సేవ మంచి ఉద్దేశంతో తను సంపాదించిన దానిలో కొంత ప్రజలకు సేవ సేవాలనే ఉద్దేశంతో చికాగోలో మొదటిసారిగా 22 మంది సభ్యులతో లైన్స్ క్లబ్ ప్రారంభించారని అనతి కాలంలో ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. అనంతరం లైన్స్ క్లబ్ గొడుగును అందించారు. జై బి లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు రామారావు, గ్రంథిశిల నాగరాజు, ఎలిశెట్టి రంగనాయకులు పాల్గొన్నారు.

## కోడి పందెం నిర్వాహకుల అరెస్ట్

**విశాలాంధ్ర-బేస్తవారిపేట** : మండలంలోని ఎంపీచెరువు గ్రామ సమీపంలోని పొలాల్లో కోడి పందాలు నిర్వహిస్తున్న 7 మందిని శనివారం అరెస్ట్ చేసినట్లు ఎస్సై బి. నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా వారి వద్ద నుండి 2 కోడిపుంజులు, రూ. 3,620 లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడి పందేలు, జూదాలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం నేరమని ఆయన హెచ్చరించారు.

# బహుజనులు అధికార రాజకీయాల వైపు రావాలి

### ప్రఖ్యాత రాజకీయ విశ్లేషకులు, వక్త సతీష్ చందర్

**విశాలాంధ్ర-ఒంగోలు టౌన్** : ఉద్యమ రాజకీయాల నుండి బహుజనులు అధికార రాజకీయాల వైపు ప్రయాణం చేయాలని ప్రఖ్యాత రాజకీయ విశ్లేషకులు, వక్త సతీష్ చందర్ అన్నారు. బ్లూ వింగ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాలలో మూడు ముక్క లాట రాజకీయ క్రీడ ఆ కులాల దేనా...? "అనే అంశంపై పొలిటికల్ వర్క్‌షాప్ శనివారం స్థానిక మల్లయ్య లింగం భవనం (సిపిఐ కాన్ఫరెన్స్ హాలు) నందు జరిగింది. ఈ రాజకీయ శిక్షణా తరగతులలో వక్తగా సతీష్ చందర్ హాజరై సమగ్ర విశ్లేషణ, శిక్షణ అందించారు. ఈ పొలిటికల్ వర్క్ షాప్‌లో ప్రఖ్యాత వక్త, రాజకీయ విశ్లేషకులు,ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పొలిటికల్ లీడర్‌షిప్ వ్యవస్థాపకులు సతీష్ చంద్ర ప్రసంగించారు. అధికార రాజకీయాలలో బహుజనులు తమ వాటా పొందడానికి తగిన ప్రయత్నాలు చేయాలని సూచించారు. నేటి కార్పొరేట్ రాజకీయాలలో దళిత బహుజన అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారిందని తెలియజేశారు. బహుజనులు నాయకత్వ లక్షణాలు ఏ విధంగా ఉంటే అభివృద్ధి చెందగలరో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఉదయం జరిగిన మొదటి సెషన్‌లో మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో బహుజనులు అగ్ర కులాల ఆడే రాజకీయ క్రీడలో పావులుగా వాడుతున్నారని తెలిపారు. అంబేద్కర్ కాలం నుండి కాన్షీరాం కాలం వరకు సాధించిన రాజకీయ ఫలితాలపై విశ్లేషణ చేసి ఇప్పటి పరిస్థితులలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలు సంఘటిత శక్తిగా ఏర్పడి రాజకీయ శక్తిగా ఎలా ఎదగాలో పలు సూచనలు చేశారు. భోజనానంతరం మధ్యాహ్నం నుండి జరిగిన రెండవ సెషన్లో తెలుగు రాష్ట్రాల్లో బహుజన రాజకీయ వేదికలు ఎలా ఉండాలి అన్న అంశంపై సతీష్ చందర్ బహుజనులు రాజకీయాలను ఎలా శాసించాలి? రాజ్యాధికారం దిశగా అడుగులు ఏవిధంగా వేయాలో విశ్లేషించారు. అధ్యక్షులు పులి మల్లికార్జున రావు మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాలలో అంబేద్కర్ కాన్షిరాం సూచించిన మార్గాల ద్వారా రాజకీయ శక్తిగా ఎదగాలని సూచించారు. బ్లూ వింగ్స్ ఫౌండేషన్ చీఫ్ అడ్వైజర్ శివరామకృష్ణ బ్లూవింగ్స్ ఫౌండేషన్ యొక్క లక్ష్యాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజేష్, డాక్టర్ మొగిలి దేవ, సుధీర్, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

**విశాలాంధ్ర-ముండ్లమూరు** : గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు వైద్యాధికారులను సంప్రదించి వైద్య సేవలు పొందాలని వైద్యాధికారి బి మధు శంకర్ అన్నారు. మండలంలోని మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ఉమామహేశ్వరపురం గ్రామంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో రకరకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం జరుగు తుందన్నారు. ఈ శిబిరంలో 60 మందికి వైద్య పరీక్ష నిర్వహించి మందులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో హెల్త్ ఎడ్యుకేటర్ కే ఏ రాజు, ఏఎన్ఎం సుధా, ఎం ఎల్ హెచ్ పి కే జయశ్రీ, ఆశాలు పాల్గొన్నారు.

## టీడీపీ సంక్షేమ పథకాలు ప్రచారం చేయాలి

### గిద్దలూరు టీడీపీ ఇన్‌చార్జి ముత్తుముల

**విశాలాంధ్ర-కొమరోలు** : పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు బొనేని వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో గిద్దలూరు టీడీపీ ఇన్‌చార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ బూత్ ఇన్‌చార్జి టీడీపీ జనసేనల ఉమ్మడి మ్యానిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రతీ కుటుంబానికి వివరించాలని, టీడీపీ,జనసేనల ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను తెలియచేయాలి. ప్రతీ ఒక్క టీడీపీ కార్యకర్త గ్రామస్థాయిలో కష్టపడి రాబోయే ఎన్నికల్లో విజయం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, టీడీపీ సర్పంచులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ ఇన్‌చార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు దుప్పట్లు,దుస్తులు పంపిణీ

**విశాలాంధ్ర-పెద్దారవీడు** : మండలంలోని దేవరాజు గట్టు కాశీనాయన ఆశ్రమం నందు మైల నాగిరెడ్డి ఆర్థిక సహకారంతో అందించిన దుప్పట్లు మరియు దుస్తులను కాశినాయన ఆశ్రమం కమిటీ సభ్యులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్, కాశి నాయన కమిటీ గౌరవాధ్యక్షురాలు డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డితో పాటు కమిటీ సభ్యులు హాజరై ఆశ్రమంలో పనిచేసే సేవకులకు మరియు సాధువులకు, మహిళకు దుప్పట్లు దుస్తులను పంపిణీ చేశారు. ఆశ్రమానికి ఎన్నో విధాల సహకరిస్తున్న మైల నాగిరెడ్డి నేడు సంక్రాంతి పండుగ సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేయాలని సంకల్పంతో వారి ఆర్థిక సహకారంతో వస్త్రాలను పంపిణీ చేశామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాశి నాయన ఆశ్రమం కమిటీ అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డి, కార్యదర్శి కుందూరు బాలిరెడ్డి, కమిటీ సభ్యులు రావి చెంచిరెడ్డి, వెన్న వెంకటరెడ్డి కుందుర్ రమణారెడ్డి, గోగిరెడ్డి నారాయణరెడ్డి, తిరుమల్ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వేప చెట్టుకు కారుతున్న పాలు

**విశాలాంధ్ర-కురిచేడు** : మండలంలోని అలవలపాడు గ్రామంలో వీరిశెట్టి సత్యనారాయణ ఇంటి ఆవరణలో ఉన్న వేప చెట్టు నుండి పాలు కారుతూ ఉన్న సంగతి తెలుసుకొని గ్రామంలో గ్రామస్తులు అందరూ వచ్చి వేప చెట్టు నుండి పాలు కారుతున్న దృశ్యాన్ని చూస్తున్నారు. శుక్రవారం మధ్యాహ్నం నుండే వేప చెట్టు నుండి పాలు కారుతున్నట్లు గ్రామస్తులు తెలియపరుస్తున్నారు.

## నేడు భోగి.. జాగ్రత్తలు తీసుకోవాలి

**విశాలాంధ్ర-కొమరోలు** : హరిదాసు కీర్తనలు, గంగిరెద్దు ఆటలతో తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి శోభ వచ్చేసింది. నేడు ఆదివారం భోగి మంటల వద్ద సందడి నెలకొననుంది. అయితే పాత వస్తువులను కాల్చే క్రమంలో జాగ్రత్తగా ఉండటం అవసరం. మంటల్లో టైర్లు, రబ్బర్లు, ప్లాస్టిక్ కవర్లు వేయడం ప్రమాదకరం. ఈ పొగను పీల్చడంతో శ్వాస కోశ వ్యాధులు వస్తాయి. అలాగే నిప్పు రవ్వలు ఎగసిపడే అవకాశం ఉన్నందున నూలు దుస్తులు ధరిస్తే మంచిది. పిల్లలు, వృద్ధులను దూరంగా ఉంచాలి.

## 67 మద్యం సీసాలు స్వాధీనం

**విశాలాంధ్ర-బేస్తవారిపేట** : బేస్తవారిపేట నుండి ఖాజీపురం గ్రామానికి అక్రమంగా తరలిస్తున్న 67 మద్యం సీసాలను ఎస్సై బి నరసింహారావు శనివారం స్వాధీనం చేసుకున్నారు. వివరాల ప్రకారం ఖాజీపురం గ్రామానికి చెందిన పూనూరు పాండురంగారెడ్డి గ్రామంలో మద్యం విక్రయించేందుకు బేస్తవారిపేట నుండి 12 బీరు బాటిల్లు, 55 క్వార్టర్ సీసాలను అక్రమంగా తరలిస్తుండగా కొత్తపల్లి సమీపంలో పాండురంగారెడ్డిని అదుపులోకి తీసుకొని, 67 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్మా ఉపసంహరణపై తహసీల్దార్‌కు వినతి

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ఉపసంహరించుకోవాలని ప్రాజెక్టు యూనియన్ నాయకురాలు సిహెచ్ రఫియా తహశీల్దార్ ఎన్ వాసుకి విజ్ఞప్తి చేశారు. శనివారం మండలంలోని తహశీల్దార్ కార్యాలయం నందు ఎమ్మార్వోకి ఎస్మా చట్టాన్ని ఉపసంహరించుకోవాలని అంగన్వాడీలపై ప్రభుత్వం కక్ష పెట్టడం సరికాదని అర్జీని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 33 రోజులగా అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని సంక్రాంతి వచ్చినప్పటికీ అంగన్వాడీలపై ప్రభుత్వానికి కనికరం కలగడం లేదని ఆ ఉద్యమాన్ని చిన్నచూపు చూస్తున్నారని ఇదేవిధంగా వ్యవహరిస్తే మేము కూడా వెనక్కి తగ్గేది లేదని తెల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో బత్తుల అనురాధ, నారాయణమ్మ, పెద్దక్క, మమత ,భాగ్యలక్ష్మి, అంకమ్మ, ప్రసన్న, విమలమ్మ, శైలజ, మంజుల, లక్ష్మి, సుజాత, సుభాషిని పాల్గొన్నారు.

## చట్టవిరుద్ధ కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-పిసిపల్లి : జిల్లా ఎస్పీ మల్లికాగర్గ్ కనిగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని అక్రమంగా మద్యం విక్రయాలు జూదం కోడిపందేలు వంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలు నిర్వహించరాదని మండల ఎస్సై జి కోటయ్య అన్నారు. చట్ట

వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించటం వలన ప్రజల ప్రశాంతతకు భంగం కలిగించి సామాన్యులకు తీవ్ర అసౌకర్యం కలిగించే ప్రమాదం ఉందన్నారు. ప్రజా జీవితంపై ఈ చర్యలు ప్రతికూలమైన ప్రభావితం చూపుతాయని జంతువులపట్ల క్రూరత్వాన్ని నిరోధించడానికి శాంతి భద్రతల పర్యవేక్షణకు రెవెన్యూ పోలీసు యంత్రాంగం ద్వారా చర్యలు తీసుకుంటామని అన్నారు. జూదం బెట్టింగులు అక్రమ మద్యం నిషేధించబడ్డాయని సాంప్రదాయ క్రీడలైన కబాట్టి వాలీబాల్ క్రికెట్ బేస్బాల్ బాల్ బ్యాట్మెంటన్ తదితర క్రీడలను ప్రోత్సహించాలని మండల ప్రజలకు తెలియజేశారు ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినా కేసు నమోదు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై జి కోటయ్య మండల ప్రజలను హెచ్చరించారు.

## అంగన్‌వాడీల సమస్యలపై జగన్ స్పందించాలి

విశాలాంధ్ర- టంగుటూరు: అంగన్‌వాడీల సమ్మె చేస్తుంటే సిఎం జగన్మోహన్‌రెడ్డి స్పందించకపోవడం దారుణమని సిఐటియు నాయకులు అన్నారు. టంగుటూరులోని అంగన్‌వాడీ ప్రాజెక్టు కార్యాలయం 33వరోజు నిరసన కార్యక్రమం చేపట్టారు. సిఐటియు నాయకులు మాట్లాడుతూ అంగన్‌వాడీల గురించి ముఖ్యమంత్రి బయటకు వచ్చి మాట్లాడాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి.రాము, కెవిపియస్ నాయకులు వి.మోజెస్, అంగన్‌వాడీ యూనియన్‌నాయకులు బి.శేషమ్మ, పి.క్రాంతి, కె.సుభాషిణి, వెంకటరత్నం, సుశీల, వై.విజయ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పక్షపాతి సీఎం జగన్

- ఎమ్మెల్యే బుర్ర

విశాలాంధ్ర-పామూరు : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతిని ప్రాంతాలకు కులాలకు మతాలకు పార్టీలకు అతీతముగా సంక్షేమ పథకాలను మహిళలకు అందిస్తున్నారని కనిగిరి శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగముగా పట్టణంలోని ఆర్ అండ్ బి గ్రౌండ్‌లో వైసీపీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మెగా ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ దంపతులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ సభలో బుర్ర మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ మహిళా సాధికారత లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతి పథకమును మహిళలకు అందిస్తున్నారన్నారు. ఇప్పుడు అందిస్తున్న సంక్షేమ పథకాలు అన్ని రాబోయే కాలంలో పొందాలంటే 2024 ఎన్నికల్లో మరలా జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి, వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, వైసీపీ మండల యువజన అధ్యక్షులు, పట్టణ ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, సింగిల్ బెడ్ చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ కాజా నాయబ్ రసూల్, ఏఎంసి వైస్ చైర్మన్ చాంద్ బాషా (సెంట్రింగ్ బుజ్జి), మాజీ సర్పంచ్ డివి మనోహర్, కందుల శ్రీనివాసులురెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, షేక్ ఖాదర్ భాష తదితరులు పాల్గొన్నారు.

## పలు ఆలయాలకు విరాళాలు

విశాలాంధ్ర-మార్కాపురం : డివిజన్ కేంద్రమైన మార్కాపురం పట్టణంలోని పలు ఆలయాల అభివృద్ధికి బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇండ్ల రంగస్వామి గౌడ్ దంపతులు ఆదివారం విరాళాలు అందజేశారు. అందులో భాగంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం గోపురాల అభివృద్ధికి రూ 1,00,116లను ఆలయ కమిటీ చైర్మన్ పెనుగొండ కేశవరావుకు, తూర్పు బజారులోని బంగారమ్మ ఆలయానికి రూ 50,116 లను ఆలయ కమిటీకి, అలాగే కంభం రోడ్డులో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి రూ 51,116 లను ఆలయ కమిటీ చైర్మన్ చక్కా మాలకొండ నరసింహారావుకు బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇండ్ల రంగస్వామి గౌడ్ దంపతులు అందజేశారు. ఆలయాల అభివృద్ధికి విరాళాలు అందజేసిన ఇండ్ల రంగస్వామి గౌడ్ దంపతులను ప్రతినిధులు అభినందించారు.

## మంత్రులు పొన్నం, జూపల్లిలను కలిసిన డాక్టర్ ఏలూరి

విశాలాంధ్ర-మార్కాపురం : తెలంగాణ రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావులను శనివారం సెక్రటేరియట్‌లో ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎస్ఆర్పి లాబొరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర మరియు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా డాక్టర్ ఏలూరి మాట్లాడుతూ తాను కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన కాలంలో పొన్నం, జూపల్లిలతో మంచి సాన్నిహిత్యం ఉండేదని గుర్తు చేసుకున్నారు.

## ఆర్టీసీ ప్రయాణికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర- టంగుటూరు: టంగుటూరులోని ఆర్టీసిప్రయాణికుల సమస్యలు పరిష్కరించాలని ఒంగోలు ఆర్టీసి ఆర్ఎం సుధాకర్‌కు, టంగుటూరు మాజీ ఎంపిటిసి మరియు కొండపినియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ సమన్వయకమిటీ సభ్యులు బొడ్డు సతీష్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబంతో కలసి ఒంగోలు మరియు నెల్లూరు వంటి దూరప్రాంతాల నుండి టంగుటూరుకు రావాలంటే ఆర్టీసిప్రయాణికులు ఇబ్బంది పడ్తుతున్నారు. రాత్రివేళల్లో ఎక్స్‌ప్రెస్ సర్వీసులు బైపాస్‌లో కాకుండా పట్టణంలోకి రావాలని అన్నారు. రాత్రి10గంటల తరువాత టంగుటూరుకు రావాలంటే బస్సులు ఉండటంలేదని, కనీసం 12గంటల వరకు అయినా కొన్ని ఎక్స్‌ప్రెస్ సర్వీసులను ఊరిలోకి అనుమతించాలని ఆర్ఎంకు తెలిపామన్నారు. ఆర్టీసి బస్సు డిపో పక్కనే ప్రభుత్వ మద్య దుఖాణం ఉండుట వలన సాయంత్రం 6గంటల తరువాత అకతాయిలు మద్యం సేవించి సంచరించడం వలన మహిళలు ఇబ్బందిపడ్తున్నారు. అక్కడ ప్రయాణికులకు మౌలిక వసతులు కల్పించాలని కోరామన్నారు. ఆర్టీసి బస్సులు పట్టణంలోని ప్రధాన కూడలికి వచ్చినప్పుడు ట్రాఫిక్‌కు తీవ్రఅంతరాయం కలుగు తుంది, ఆర్టీసి ట్రాఫిక్‌కంట్రోలర్స్‌ని నియమించి, ఆర్టీసి అభివృద్ధికి కృషిచేయాలని వినతిపత్రం అందజేసామన్నారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుంజి ఏడుకొండలు, ఈమని కోటేశ్వరరావు, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన దారపనేని

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి నియోజకవర్గం ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషుల కుటుంబ సభ్యులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగిమంటలతో ఇంటిల్లిపాదికి భోగభాగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధించాలని, సంక్రాంతి పర్వదినాన సకుటుంబ పరివారంతో సంతోషంగా ఉండాలని, కనుమును కమనీయంగా జరుపుకోవాలని దారపనేని ఆకాంక్షించారు. ముత్యాల ముగ్గులతో, హరిదాసు కీర్తనలతో కనుల విందుగా, కమనీయంగా, ఈ సంక్రాంతి శ్రీ క్రోధి నామ సంవత్సర పుష్య బహుళ పాడ్యమి నక్షత్ర నిరయన మకర రాశిలో రవి సంక్రమణం, కృష్ణపక్షంలో సంక్రమణం జరగడంతో ప్రజలంతా ఆరోగ్యంగా, ఆహ్లాదంగా, క్షేమంగా ఉంటారని దారపనేని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

- పువ్వాడి, బొల్లా

విశాలాంధ్ర-పామూరు : శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం, ఐక్యతకు క్రీడలు దోహదపడతాయని మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు చౌదరి, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి వై రహీముల్లాలు అన్నారు. డాక్టర్ ఉగ్రన్న యువసేన ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఎర్రమట్టి దిబ్బ మైదానంలో మెగా క్రికెట్ టోర్నమెంటును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు వలన యువత లో స్నేహభావం పెంపొందించడంతో పాటు మతసామరస్యం పెంపొందితుందన్నారు. గెలుపు, ఓటమి లతో సంబంధం లేకుండా తమ నైపుణ్యాలను ప్రదర్శించాలన్నారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ కాజారంతుల్ల, ముబీనా మౌలాలి, షేక్ సంధాని భాష, షేక్ చిన్న హజరత్, మంద్ల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా పీపీ నాయక్

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : గుంటూరులోని గుంటూరు క్లబ్‌లో శుక్రవారం టెన్యూర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్‌లో ఏపీ స్టేట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ సమావేశానికి రాగా, ఈ సమావేశంలో స్టేట్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ కమిటీలో ఏకగ్రీవంగా జాయింట్ సెక్రటరీగా పీపీ నాయకుడు ఎన్నుకోవడం జరిగిందని తెలియజేశారు. తదనతరం స్టేట్ అసోసియేషన్ కమిటీని కూడా ఎనుకోవడం జరిగింది. ఈ స్టేట్ కమిటీలో మన మార్కాపురం చెందిన ఆర్ బాలా నాయిక్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ 6 ఏ.డీ.జె కోర్టుని స్టేట్ కమిటీలో జాయింట్ సెక్రటరీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగాపీపీ నాయిక్‌ని స్టేట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, మరియు న్యాయవాదులు అభినందిచడం జరిగినది.

## హైకోర్టు జడ్జి పర్యటన

విశాలాంధ్ర - చీరాల రూరల్ : హైకోర్టు జడ్జి జ్యోతిర్మయి మండలంలోని వాడరేవు గ్రామానికి వచ్చారు. వాడరేవు అతిథి గృహంలో ఆర్డీవో సరోజిని,తహశీల్దార్ జీవిగుంట ప్రభాకరరావులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు.

## న్యాయవాదుల దీక్షకు సీపీఐ మద్దతు

విశాలాంధ్ర - బాపట్ల : ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల యాజమాన్య చట్టం 2022ను వెంటనే రద్దు చేయాలని బాపట్ల న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో గత 4రోజులుగా పట్టణంలో పాత బస్టాండ్ సెంటర్ వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు సిపిఐ పార్టీ మద్దతు తెలిపింది. శనివారం దీక్షా శిబిరం వద్దకి సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ,సీపీఐ సీనియర్ నాయకులు జేబీ శ్రీధర్ పార్టీ నాయకులతో కలిసి సంఘీభావాన్ని తెలిపారు. సింగరకొండ మాట్లాడుతూ భూమి హక్కుల యాజమాన్య చట్టం 2022 పూర్తి ప్రజా వ్యతిరేక చట్టం అని ,రాబోయే భోగి మంటలలో ఈ చట్టాన్ని బూడిద చేయడానికి మేము సైతం మీతో ఉంటామని తెలిపారు. జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమ లీలా కృష్ణ మాట్లాడుతూ సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మద్దతు ప్రకటించటం మంచి పరిణామం అని హర్షం వ్యక్తం చేశారు. 4వ రోజు రిలే నిరాహార దీక్షల్లో న్యాయ వాదులు గోవ తోటి నవీన్, చాపల ప్రవీణ్,దాసరి కృష్ణ కిషోర్,దుండి కనకా రెడ్డి,చిరంజీవి మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీని గెలిపిద్దాం..

విశాలాంధ్ర - బాపట్ల : తెలుగుదేశం పార్టీని గెలిపించి ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారుద్దామని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.ఇంటింటికి తెలుగుదేశం మీ మాటే,నా బాట,భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని నందిరాజుతోట పిట్లవానిపాలెం మండలంలోని కోమలి,రెడ్డిపాలెం గ్రామాలలో పార్టీ నాయకులతో కలసి వెళ్లి పార్టీ విధి విధానాలు వివరిస్తూ మహిళలకు చీర,నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి, తన గురించి తెలియజేసే కరపత్రాన్ని అందజేసి ఆశీర్వదించమని కోరారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలు నిరుపేదలుగా,యువత నిరుద్యోగులుగా మారారన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే పూర్ టూ రిచ్ పథకం ద్వారా పేదలను రిచ్‌గా చేసేందుకు ఎంతో ఉపయోగం ఉంటుం దన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే తల్లికి వందనం పథకంతో ఏడాదికి రూ.15 వేలు తల్లి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు.రాబోయే ఎన్నికలలో తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచు న్నానని తనని ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వైసీపీలో వీడని ఉత్కంఠ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రాష్ట్రంలో రానున్న ఎన్నికలలో తలపడే అభ్యర్థుల వడపోత కార్యక్రమం అన్ని రాజకీయ పార్టీలలో జరుగుతుంది. సర్వేల ఆధారంగా అభ్యర్థులను ఖరారు చేసే ప్రక్రియ జరుగుతున్నది. అధికార వైకాపాలో ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తీవ్ర కసరత్తు చేసి అభ్యర్థులను ఖరారు చేస్తున్నారు. ఇప్పటివరకు మూడు జాబితాలు ప్రకటించి అభ్యర్థుల, ఇంఛార్జిల జాబితా విడుదల చేశారు. కానీ చీరాల,పర్చూరు నియోజకవర్గ అభ్యర్థులను ప్రకటించలేదు.చీరాల నియోజకవర్గ వైకాపా ఇంఛార్జిగా స్థానిక శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి తనయుడు కరణం వెంకటేష్ ఉన్నారు. ప్రభుత్వ,పార్టీ కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకుని వెడుతున్నారు. పంచాయితీ వార్డు ఎన్నికలను ఏకగ్రీవంగా గెలిచేటట్లు కృషి చేసి విజయం సాధించారు.నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రతి ఒక్క కార్యక్రమంలో పాల్గొని ప్రజాభిమానం చూరగొన్నారు.వ్యక్తిగత సంబంధమైన కార్యక్రమాల్లో సైతం పాల్గొని ప్రజలకు చేరువ అయ్యారు.కానీ కొన్ని రోజుల క్రితం ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేస్తూ రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాదులో ఉండి చికిత్స తీసుకుంటున్నారు. పూర్తి ఆరోగ్యంతో ఈ నెల వైకాపా నిర్వహించే సామాజిక సాధికార యాత్రలో పాల్గొంటారని శ్రేణులు భావిస్తున్నాయి. పార్టీలో మరి ఒకరి పేరు అభ్యర్థిగా వినిపించనప్పటికి వైకాపా విడుదల చేసిన జాబితాలో వెంకటేష్ పేరును ప్రకటించక పోవడంతో శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొన్నది. చీరాల నుండి పర్చూరు వైకాపా ఇంఛార్జిగా నియమితులైన ఆమంచి కృష్ణమోహన్ పేరు కూడా అభ్యర్థుల జాబితాలో ప్రకటించకపోవడం పలు ఊహాగానాలకు తావిస్తున్నది.కృష్ణ మోహన్ సోదరుడు స్వాములు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఉండటం,పర్చూరు నియోజకవర్గంలో ఇంఛార్జి మార్పు చేస్తారనే ఊహాగానాల నేపథ్యంలో ఆమంచి అడుగులు ఎటువైపనున్నాయో అర్థం కాని పరిస్థితి.ఒకదానికొకటి అనుసంధానంగా ఉన్న పక్క పక్క నియోజక వర్గాలైన చీరాల, పర్చూరులలో కనీసం ఒకరాని అభ్యర్థిత్వం నిర్ధారణ అయితే వైకాపా పార్టీ శ్రేణుల్లో ఏర్పడిన అయోమయం, గందరగోళం ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉంది.అయితే జగనన్న మనసులో ఏముందో కాలమే నిర్ణయించాలి.అప్పటివరకు వైకాపా శ్రేణులలో ఏర్పడిన ఉత్కంఠ వీడేలా లేదు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - చీరాల : మీడియా రంగంలో అనేకమైన సంచలనాలకు మారుపేరుగా పేరు గాంచిన సుమన్ టీవీ క్యాలెండరు ఆవిష్కరిం చడం ఎంతో సంతోషమని,సుమన్ టీవీ అనేక సంచలన వార్తలతో ప్రజల మనల్ని పొందాలని 1వ పట్టణ సిఐ శేషగిరిరావు అన్నారు. 1వ పట్టణ పోలీస్ స్టేషన్లో స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ శేషగిరిరావు, కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సుమన్ టివి చీరాల ఫ్రాంచేజ్ పార్ట్నర్ డాక్టర్ తాడివలస దేవరాజు చేతుల మీదగా,సుమన్ టీవీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ సుమన్ టీవీ సిఈఓ సుమన్‌కి చీరాల,పర్చూరు నియోజకవర్గ సుమన్ టీవీ ఫ్రాంచేస్ పార్ట్నర్ తిరుమల శెట్టి వేణుకి సుమన్ టీవీ సిబ్బందికి ప్రేక్షకులకు సంక్రాంతి శు భాకాంక్షలు తెలియజేసి,సుమన్ టీవీ తెలుగు ప్రజల మన్నలు పొందుతు, మీడియా రంగంలో మరింత అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా మాజీ ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు కడియం మురళి,శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ జనరల్ ఫిజీషియన్, షుగర్ స్పెషలిస్ట్ డాక్టర్ జి.నవీన్ కుమార్, వేటపాలెం మండలం రెవిన్యూ అసోసియేషన్ అధ్యక్షులు సూరిబోయిన శివరామిరెడ్డి, చీరాల సుమన్ టీవీ సిబ్బంది,సుబ్రమణ్యం, లోకేష్, చిన్న, పలువురు పత్రికా విలేకరులు,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీదే అధికారం...బాబుతోనే భవిష్యత్తు

గుడపాటి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - రేపల్లె : టీడీపీదే అధికారం... బాబుతోనే భవిష్యత్ అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, పరిశీలకులు గుడపాటి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఉమ్మడి గుంటూరు జిల్లా టీడీపీ శ్రేణులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలు ప్రతి ఇంటికి చేరే విదంగా చూడాలన్నారు.భవిష్యత్తు మనదేనని నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచెయ్యాలని పిలుపునిచ్చారు.అవినీతి, అరాచకం చేస్తున్న సైకో జగన్ పాలనతో ప్రజలు విరక్తి చెందారని చెప్పారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సైకోను సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. రానున్న ఎన్నికల్లో టీడీపి అధికారంలోకి రావడం తథ్యం అని ప్రతి ఒక్కరు కష్టపడి పనిచెయ్యాలని దిశానిర్దేశం చేశారు.టీడీపి ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం, భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసే క్రమంలో క్లస్టర్ యూనిట్ సభ్యులు,బూత్ స్థాయి పార్టీ శ్రేణులు ఇచ్చిన టార్గెట్‌లను సకాలంలో పూర్తి చేయాలన్నారు. జయహో బీసీ ప్రచార రథంలో తెదేపా బీసీ సెల్ నేతలు గ్రామ గ్రామాన తిరుగుతూ ఈ నాలుగున్నర ఏళ్ల వైసిపి పాలనలో బీసీలకు జరిగిన అన్యాయాలను అక్రమాలను ప్రజలకు విస్తృతంగా వివరించాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## కలసికట్టుగా పనిచేసి వైసీపీ విజయానికి తోడ్పాటు అందించాలి

విశాలాంధ్ర-అద్దంకి : వచ్చే ఎన్నికల్లో అద్దంకి నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగురవేసేందుకు నేతలందరూ సమన్వయంతో పనిచేయాలని నియోజక వర్గ వైకాపా సమన్వయకర్త పానెం హనిమిరెడ్డి జె.పంగులూరు మండల వైసీపీ ముఖ్య నేతలకు సూచించారు. శనివారం మండలంలోని ముప్పవరం పొట్టి శ్రీను ఫంక్షన్ హాలు నందు జె.పంగులూరు మండల వైసీపీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో హనిమిరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాలవారీగా పార్టీ స్థితిగతులపై ఆయా గ్రామాలలో బలాలపై పార్టీ నేతలతో సమీక్షించారు. వచ్చే ఎన్నికల్లో మండలంలో వైసీపీకి భారీ మెజారిటీ తెచ్చేందుకు నేతలందరూ సమిష్టిగా కృషి చేయాలని నేతలకు హనిమిరెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు ఏఎమ్‌సి మాజీ చైర్మన్ వైవి.భద్రారెడ్డి, వైసీపీ అద్దంకి నియోజకవర్గ పరిశీలకులు మారం వెంకారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పులికం కోటిరెడ్డి, జాగర్లమూడి యల్లమందరావు,జంపాని రవి హాజరయ్యారు.

## వైసీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-అద్దంకి : సంతమాగులూరు మండలం కొప్పరం గ్రామానికి చెందిన 200 కుటుంబాల వడియరాజులు శనివారం టీడీపీ నుంచి వైసీపీలోకి చేరారు. పార్టీలో చేరిన వీరందరికీ అద్దంకి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త పానెం హనిమిరెడ్డి వైకాపా కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు వైవి , భద్రారెడ్డి, నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు మారం వెంకారెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ చింతా రామారావు,ఎల్చూరు కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ సేవా సమితి సేవలు అభినందనీయం

విశాలాంధ్ర - చీరాల : నేతాజీ సేవా సమితి సేవలు అభినందనీయమని చీరాల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమేష్ బాబు అన్నారు.శనివారం ఉదయం చిన్నరథం సెంటర్లోని నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పేదలకు అల్పాహార పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ నేతాజీ స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సమితి అధ్యక్షుడు చుండూరి కృష్ణమూర్తి మాట్లాడుతూ జనవరి 23న నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని 21వతేదీ పేరాల టీవీవీఎస్ కళ్యాణమండపంలో నేతాజీ జీవిత చరిత్ర పై హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పోటీల్లో విజేతలకు 23న నేతాజీ జయంతి సభలో బహుమతులు ప్రధానం చేస్తామని సమితి కార్యదర్శి పవని భానుచంద్రమూర్తి పేర్కొన్నారు.

## ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి నియోజకవర్గ ప్రజలకు , హనుమంతునిపాడు మండల ప్రజలకు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి "భోగి" సంక్రాంతి" కనుము" పండుగ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలందరూ తమ కుటుంబాలు సుఖ సంతోషాలతో గడపాలని హెచ్ఎంపాడు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## కనిగిరి ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి నియోజకవర్గ ప్రజలకు, హనుమంతునిపాడు మండల ప్రజలకు ఏఎంసీ మార్కెట్ యార్డు డైరెక్టర్ కస్తాల బాలాజీ,దంపతులు మహిళా మండల అధ్యక్షురాలు కస్తాల బేబీ"భోగి" సంక్రాంతి" కనుము" పండుగ శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సంద ర్భంగా బాలాజీ,బేబీ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలందరూ తమ కుటుంబాలు సుఖ సంతోషాలతో గడపాలని కస్తాల బాలాజీ బేబీ ఒక ప్రకటనలో తెలిపారు.

## హనుమంతునిపాడు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి నియోజకవర్గ ప్రజలకు, హను మంతునిపాడు మండల ప్రజలకు టీడీపీ నాయకులు గంటా శ్రీనివాసులు రెడ్డి (రైల్వే కాంట్రాక్టర్, బెంగ ళూరు) "భోగి" సంక్రాంతి" కనుము" పండుగ శుభా కాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలందరూ తమ కుటుంబాలు సుఖ సంతోషాలతో గడపాలని టీడీపీ నాయకులు గంటా శ్రీనివాసులురెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## అంతర్‌రాష్ట్ర మద్యం పట్టివేత

విశాలాంధ్ర- టంగుటూరు: టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద అంతర్‌రాష్ట్ర మద్యంను టంగుటూరు పోలీసులు పట్టుకున్నారు. వివరాలు ప్రకారం ప్రకాశంజిల్లా ఎస్పీ శ్రీమతి మల్లికా గార్గ్ ఆదేశాల మేరకు సింగరాయకొండ సిఐ డి.రంగనాథ్ ఆధ్వర్యంలో టంగుటూరు పోలీసు సిబ్బందితో కలిపి సాధారణ తనిఖీలు నిర్వహించామన్నారు. ఉదయం 5.30గంటల ప్రాంతంలో బెంగుళూరు నుండి విజయవాడ వెళ్తున్న కనకదుర్గా ట్రావెల్స్ బస్సును తనిఖీ చేయగా బాలాజీనగర్, పొదిలికి చెందిన వ్యక్తి వద్ద బ్యాగులో 15 మద్యం సీసాలు కలిగిని ఉన్నాడు. వాటికి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ మద్యం రవాణా చేస్తున్నందున అతనిని అదుపులోకి తీసుకొని టంగుటూరు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదుచేసి, కోర్టులో హాజరుపరుస్తామని అన్నారు.

# వైసీపీ ప్రభుత్వంలో బీసీల ఉపాధి అవకాశాల కరువు

### బీసీ గర్జన కరపత్రం ఆవిష్కరణ

విశాలాంధ్ర-కనిగిరి : ఒక్క అవకాశం అడిగి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి బీసీలకు తీరని అన్యాయం చేశారని బీసీలపై దాడులు చేసి మానసికంగా దెబ్బతీయడంతో పాటు ఉపాధి, అభివృద్ధి అవకాశాలను లేకుండా చేసిందని మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇన్‌చార్జి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీసీ గర్జన 'బీసీలకు వెన్నుదన్నుగా ఎన్టీఆర్-చంద్రన్న' కరపత్రాలను ఆవిష్కరించారు. ఉగ్ర మాట్లాడుతూ బీసీ కులాలలోని అన్ని వర్గాల వారికి సమునిత న్యాయం చేసిన ఘనత టీడీపీకే దక్కుతుంద న్నారు. మత్స్యకారులకు వలలు పడవలు 90 శాతం రాయితీతో ఇవ్వటంతో పాటు మత్స్యకార సంఘాలు ఏర్పాటు చేసి చెరువులు రిజర్వాయర్లో చేపల ఉపాధిని కల్పించారు. చేనేత కార్మికులకు రెండు వేలు పెన్షన్ ఇవ్వడంతో పాటు వంద యూనిట్ల ఉచిత విద్యుత్ ఇచ్చారన్నారు. వాల్మీకి ఫెడరేషన్ ద్వారా రూ. 120 కోట్ల రుణాలు ఎస్టీ లో చేర్చేందుకు అసెంబ్లీలో తీర్మానం చేశారన్నారు. నాయి బ్రాహ్మణులకు దుకాణాలకు 115 యూనిట్ల ఉచిత విద్యుత్ 90 శాతం రాయితీతో సెలూన్ పరికరాలు పంపిణీ చేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో బీసీలందరూ తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా నిలవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు రాష్ట్ర ఐటీడీపీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ దోసపాటి బ్రహ్మంగౌడ్, కసునూరి మౌలాలి, కె బాల వెంకటరమణ, శ్యామల వెంకటేశ్వర్లు, వీరయ్య, బీసీ నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీ హయాంలోనే కాపులకు సంక్షేమం

### ముత్తుముల సమక్షంలో 50 కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని ఎల్ఐసీ ఆఫీస్ సమీపంలో గిద్దలూరు టీడీపీ ఇన్‌చార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో కాపు నాయకులు అబ్బు ఓబయ్య 50 కుటుంబాలతో , మహిళలతో కలిసి వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి టీడీపీ కండువా కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నాడు తెలుగుదేశం హయాంలో కాపు సోదరులకు 5శాతం రిజర్వేషన్లు కల్పించి అనేక సంక్షేమ పథకాలను అందించటం జరిగిందని జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక చంద్రబాబు కల్పించిన సంక్షేమ పథకాలను రద్దు చేసి, కాపు సోదరులకు వెన్నుపోటు పొడిచారని, జగన్‌రెడ్డి దుర్మార్గ పాలనను తరిమికొట్టేందుకు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చేసే పోరాటంలో అన్నీ వర్గాల ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీలో చేరిన కాపు సంఘం నాయకులు, మహిళలు మరియు గిద్దలూరు పట్టణ టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశాల మరమ్మతుల పనులను మున్సిపల్ చైర్మన్ పరిశీలన

విశాలాంధ్ర-కనిగిరి : కమ్యూనిటీ వైద్యశాలలో జరుగుతున్న మరమ్మత్తులను శనివారం మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పరిశీలించారు. ఆసుపత్రి కాంక్రీట్ పైకప్పు మరమ్మతులకు ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ చొరవతో ప్రభుత్వం నుంచి రూ.32లక్షలు మంజూరు చేయించారని వివరించారు. మరమ్మతుల పనులు నాణ్యత లోపం లేకుండా త్వరిత గతిని పూర్తి చేయాలని కాంట్రాక్ట్‌కి సూచించారు. వైద్య శాలలోని వైద్యులు రోగులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించా లని కోరారు. డయాలసిస్ సెంటర్ కనిగిరి పట్టణ పరిసర ప్రాంత కిడ్నీ బాధితులకు వరంగా మారిందనీ అన్నారు. ప్రభుత్వ వైద్య శాలలో పనిసేస్తున్న పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు వైద్య శాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆసుపత్రి సూపర్‌డెంట్ అబ్దుల్ కలాం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ బొట్టు శ్రీనివా సులు, రసూల్ అరునోధర్ ,వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యాదవ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని డాక్టర్ బి.వి రంగారావు ఫంక్షన్ హాల్లో శనివారం గిద్దలూరు నియోజకవర్గ యాదవ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంకు డాక్టర్ మొర్రి పిచ్చయ్య యాదవ్ అధ్యక్షత వహించారు. జ్యోతి ప్రజ్వలను మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య యాదవ్,ప్రిన్సిపాల్ సంధ్యాల శ్రీనివాస్ యాదవ్ వెలిగించారు. నూతన క్యాలెండర్‌ను నియోజకవర్గ గౌరవా ధ్యక్షులు డాక్టర్ బి.వి.రంగారావు యాదవ్ ఆవిష్కరించా రు. ముఖ్య అతిథులుగా గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య యాదవ్, బేస్తవారిపేట జడ్పిటిసి బండ్లమూడి వెంకట రాజు యాదవ్, ప్రిన్సిపాల్ సంధ్యాల శ్రీనివాసులు యాదవ్, రాష్ట్ర బీసీ జేఏసీ ఉపాధ్యక్షులు ఓ.వెంకటయ్య యాదవ్‌లు హాజరయ్యారు. నియోజకవర్గ అధ్యక్షులు చల్లా రవికాంత్ యాదవ్ మాట్లాడుతూ యాదవ్ ఉద్యోగులు ఐక్యమత్యంతో ఉండి పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ గౌరవ సలహాదారులు చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, గోపాల కృష్ణ యాదవ్,ఉపాధ్యక్షులు చక్రపాణి యాదవ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆవుల రాజు యాదవ్,ట్రెజరర్ పోలయ్య యాదవ్, గిద్దలూరు మండల గౌరవాధ్యక్షులు సంధ్యాల ఈశ్వరయ్య యాదవ్,అధ్యక్షులు రమణయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి బి.చంద్రశేఖర్ యాదవ్,రాచర్ల మండల గౌరవాధ్యక్షులు కటారు బాల గురవయ్య యాదవ్,ట్రెజరర్ వలసాని శ్రీనివాస్ యాదవ్,కొమరోలు మండల సెక్రటరీ బొ/రా.రాజశేఖర్ యాదవ్, బెస్తవారిపేట మండల అధ్యక్షులు చిన్నయ్య యాదవ్, సభ్యులు గొల్ల శ్రీనివాస్ యాదవ్, మోడీ పిచ్చయ్య నియోజకవర్గంలోని యాదవ ఉపాధ్యాయ, ఉద్యోగులు పాల్గొన్నారు.

## భార్యను చంపి భర్త ఉరేసుకుని ఆత్మహత్య

విశాలాంధ్ర-పుల్లలచెరువు : పుల్లలచెరువు మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో కుటుంబ కలహాల నేపథ్యంలో భార్య జ్యోతిని ఇనుప రాడ్డుతో కొట్టి చంపి భర్త నారు వెంకటేశ్వర్‌రెడ్డి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. వెస్ట్ బెంగాల్లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న ఆమెను పెద్దల సమక్షంలో స్వగ్రామమైన అగ్ర హారం నుండి శుక్రవారం నాయుడుపాలెం గ్రామానికి తీసుకొచ్చారు. ఐదు నెలల క్రితం బీఎస్ఎఫ్ ఉద్యోగం లో భార్య జ్యోతి చేరింది. సంక్రాంతి పండుగ నేపథ్యం లో దంపతులు నాయుడుపాలెం వచ్చారు. ఎస్సై శ్రీహ రి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కోడిపందేలు, పేకాట ఆడితే కఠినచర్యలు

### ఎస్పై అనిల్‌కుమార్

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సంక్రాంతి పండగ సందర్భంగా కోడిపందేలు, పేకాట ఆడితే కఠినచర్యలు తప్పవని ఎస్సై పి అనిల్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ ముందుగా మండల ప్రజ లందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలి యచేసి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ రోజులలో సాంప్రదాయ క్రీడలు అనే పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు అని మండల ప్రజలను హెచ్చరించారు. కోడిపందాలు ,పేకాట నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండలంలో పండుగ ముగింపు వరకు గట్టి నిఘా ఉంచడం జరుగుతుందని మండల ప్రజలు ఎవ్వరూ ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా, సంతోషంగా మీ కుటుంబాలతో పండుగ జరుపుకోవాలని తెలిపారు.

## రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కనిగిరి : ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాష్ట్ర ఐటీడీపీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ దోసపాటి బ్రహ్మంగౌడ్ శనివారం సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోగి సంక్రాంతి కనుమ పండుగలను ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆనందోత్సవాలమధ్య ఆనందంగా జరుపుకోవాలన్నారు. ఇంటింటా కొత్త కాంతులు వెల్లివి రియాలని సంక్రాంతి ప్రజల జీవితాల మార్పునకు నాంది పలకాలని ఆకాంక్షించారు. భోగి భోగభాగ్యా లను సంక్రాంతి సుఖసంతోషాలను కనుమ కమ్మని అనుభూతులను మీకు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలియజేశారు. రాష్ట్ర ప్రజలందరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలపాలన్నారు.

## ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ఒంగోలు: రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు నియోజ కవర్గ మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ ఉమ్మడి ప్రకాశం జిల్లా మరియు ఒంగోలు నియోజకవర్గ ప్రజలందరికీ భోగి, మకర సంక్రాంతి ,కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలందరూ, సుఖసంతోషాలతో, పాడిపంట లతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో అన్ని వర్గాలకు చెందిన ప్రజలందరూ బాగుండాలని ఆ భగవంతుణ్ణి కోరుకుంటున్నాను అని తెలియజేసారు.

## కుల,మతాలకు అతీతంగా సంక్రాంతి జరుపుకోవాలి

**- సాంస్కృతిక కార్యక్రమాల కరపత్రాలు ఆవిష్కరణ**

విశాలాంధ్ర - చీరాల : కుల,మతాలకు అతీతంగా తెలుగుజాతి ప్రజలందరు సాంప్రదాయబద్ధంగా జరుపుకునే పండగ సంక్రాంతి అని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వర రెడ్డి అన్నారు. జనవిజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగం సౌజన్యంతో ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక, ప్రజానాట్యమండలి చీరాల సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా చీరాలలోని ఘంటసాల విగ్రహం వద్ద శనివారం సంక్రాంతి సాంస్కృతిక కార్యక్రమాల బ్యానర్, కరపత్రాలు ఆవిష్కరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డి. నిర్మలమ్మ ,చీరాల సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు హరిహరరావు, భాస్కరరావు,ఎంమణి బాబు,ఎస్.ఎం.ఎల్ఇ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ జి.ఎజ్రా,బుర్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో పంచాయతీ కార్యదర్శి మృతి

విశాలాంధ్ర - నిజాంపట్నం : నిజాంపట్నం గ్రామ మేజర్ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న పి.అజయ్ కుమార్ రెడ్డి శనివారం ఉదయం తెనాలిలోని అయన నివాసంలో గుండె పోటుతో మృతి చెందారు.అయన మృతి పట్ల నిజాంపట్నం ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల హరనాథ్ బాబు,ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి, మండల సచివాలయాల కన్వీనర్ పి.నాజర్ ఖాన్, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది,పలువురు సంతాపం వ్యక్తం చేశారు.తెనాలిలో అయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.విధి నిర్వహణలో తన బాధ్యతలను ఎంతో నిబద్ధతో పనిచేస్తూ అందరితో కలివిడిగా ఉండే అజయ్ కుమార్ మృతి తీరని లోటని వారు విచారం వ్యక్తం చేశారు.

## ఘనంగా ఫేర్ వెల్ డే వేడుకలు

విశాలాంధ్ర - కర్లపాలెం : విద్యార్థులు ప్రణాళికా బద్దంగా చదివితే పదిల మంచి ఫలితాలు సాధించవచ్చని బాపట్ల వ్యవసాయ కళాశాల డీన్ శ్రీనివాస్ అన్నారు. కర్లపాలెంలోని హైవెండ్ హైస్కూల్లో శనివారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభ ఏర్పాటు చేయగా శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు.విద్యార్థులలో ఆశయ సాధన మెండుగా ఉండాలని పేర్కొన్నారు. శ్రీనివాస్‌ను ముందుగా బొకేలతో ఘన స్వాగతం పలికారు.మేనేజింగ్ డైరెక్టర్ బొద్దు సాయిమహేంద్రబాబు, డైరెక్టర్ పెదమల్లు చాందినిలు మెమోంటో, దుశ్శాలువాతో డిన్ శ్రీనివాస్‌ను ఘనంగా సత్కరించారు. ప్రముఖ వక్త నందనవనం శ్రీనివాసరావు, ఆడిటర్ పుష్పాల సాయిబాబులను దుశ్శాలువాలుతో ఘనంగా సన్మానించారు.విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను విశేషంగా ఆకర్షించాయి. అట్టలు,జావెంట్రి బాక్సలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలుగు పండుగ ప్రతీక సంక్రాంతి : సూరగాని లక్ష్మి

విశాలాంధ్ర - చీరాల : తెలుగు సాంప్రదాయాలను గౌరవిస్తూ అందరూ ఆహ్లాదకరంగా ముగ్గులతో,భోగిమంటలతో,పిండి వంటలతో ఐక్యంగా సంతోషంగా జరుపుకునే పండుగ సంక్రాంతి అని బీసీ సేన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వైష్ణవి ఎవెన్యూ కమిటీ ప్రెసిడెంట్, వైసీపీ కౌన్సిలర్ సూరగాని లక్ష్మి అన్నారు. శనివారం స్థానిక వైష్ణవి అపార్ట్మెంట్లోని మహిళతో ఆమె ఆధ్వర్యంలో తొలిసారిగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. అనంతరం పోటీలలో గెలుపొందిన విజేతలతో పాటు ముగ్గుల పోటీలలో పాల్గొన్న వారి అందరికి బహుమతులు అందజేయటం జరిగింది.ఈ పోటీలలో పాల్గొన్న వారిలో లక్ష్మి, సుజాత,ఉషా, విజయలక్ష్మి, సౌమ్య, లీలా,శ్రావణి,జ్యోస్నీ,లాస్య పలువురు పాల్గొన్నారు.

## అయోధ్య రాముని అక్షింతలతో నగర సంకీర్తన

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని పూనూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారి దేవస్థానం నందు అయోధ్య నుంచి వచ్చినటు వంటి అక్షింతలు, పత్రాలతో నగర సంకీర్తన పూర్వక శోభాయాత్ర నిర్వహించారు. గ్రామస్తులు వారుపొచ్చి హారతులు ఇచ్చి దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో బోయపాటి సాంబశివరావు,ఈరపనేని వాసు,వంకాయలపాటి సుబ్బారావు,కృష్ణవేణి, ఈదల అనిల్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# మాలలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

**- మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య**

విశాలాంధ్ర-ఒంగోలు: రాబోయే ఎన్నికల్లో అన్నీ రాజకీయ పార్టీలు మాలలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని, లేకుంటే మాలల సత్తా ఏంటో చూపిస్తామని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య హెచ్చరించారు. శనివారం ఒంగోలులోని అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బిల్లా చెన్నయ్య పలు విషయాలు మాట్లాడారు. ఎన్నికల్లో గెలుపు ఓటమిలు నిర్ణయించేది మాలల ఓటింగ్ మాత్రమేనని అన్నారు. అలాంటి మాలల పట్ల ప్రభుత్వాలు కాని, రాజకీయ పార్టీల నిర్లక్ష్యం వైఖరి ప్రదర్శిస్తున్నాయని దుయ్యబట్టారు. ఎన్నికల సమయంలో ఓట్లు కోసం మాయ మాటలు చేసి అధికారంలోకి రాగానే పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో మాలల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. ఎన్నికల బరిలో నిలిచే రాజకీయ పార్టీలు మాలలకు తగిన రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మాలలు ఎక్కువ శాతం మాదిగలు తక్కువ శాతం కనుక ఎక్కడ మాదిగలు ఎక్కువ శాతం ఉంటారో అక్కడ వారికి ఎక్కడ మాలలు ఎక్కువ శాతం ఉంటారో అక్కడ వారికి సీట్లు కేటాయించాలని, అంతేకాకుండా చట్టసభలలో నామినేటెడ్ పోస్టులలో మాలలకు అధిక ప్రాధాన్యత నివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇటీవల ప్రభుత్వం రీ సర్వే చేసిన గ్రామాలలో మిగులు భూములను ఎస్సీ ఎస్టీలకు డీకే పట్టాల ద్వారా పేదలకు మంజూరు చేయాలని, అంతేకాకుండా ఒంగోలు నగరంలో అంబేద్కర్ ఆడిటోరియం నిర్మాణానికి కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో ఏడు కోట్ల రూపాయలు నిధులు ఇవ్వగా వాటిని నిర్మాణం కొరకు కాకుండా టీడీపీ ప్రభుత్వం పక్క దారి పట్టించిందని ఈ ప్రభుత్వం వచ్చాక కూడా ఈ విషయం గురించి పట్టించు కోలేదన్నారు. ఇప్పటికైనా అంబేద్కర్ ఆడిటోరియం నిర్మాణం కొరకు నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మక్కెన థామస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల వెంకటరావు, రాష్ట్ర కార్యదర్శి లింగంగుంట కార్తీక్, పాలేటి బాబురావు, మాలమహానాడు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుజాతి ఖ్యాతిని చాటిన ఎన్టీఆర్

**- నిజ జీవితాలకు జీవం పోస్తున్న నాటక రంగం**

**- పెదవల్లి శ్రీనివాసరావు**

విశాలాంధ్ర - యద్దనపూడి : తెలుగు జాతి ఔన్నత్యాన్ని ఖండాంతరాలలో విహరింప చేసిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని కెనరా బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పెరవల్లి శ్రీనివాసరావు అన్నారు.మండలంలోని అనంతవరం గ్రామంలో గుదే పాండురంగారావు,బ్రదర్స్ ఆధ్వర్యంలో గ్రామస్తుల సహాయ సహకారాలతో ఎన్టీఆర్ కళాపరిషత్ ద్వారా నిర్వహిస్తున్న ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి ద్వితీయ సంవత్సర నాటిక పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సభాధ్యక్షులుగా కెనరా బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పెరవల్లి శ్రీనివాసరావు వ్యవహరించారు, విశిష్ట అతిథిగా శాంతినికేతన్ కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి ఆరెకట్ల ప్రసాద్,సన్మాన గ్రహీతగా ముంబై మెట్రో ప్రాజెక్ట్ రిటైర్డ్ డైరెక్టర్ పాపరాజు రాధాకృష్ణ హాజరైయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రంగస్థలం నుంచి సినీ రంగానికి ప్రవేశించిన ఎన్టీఆర్ కారణజన్ముడని అన్నారు. మూడవ రోజు మూడు నాటికలను ప్రదర్శించారు. పర్యవేక్షణ బాధ్యతలను గుదే తారక రామారావు,గుదే హరి ప్రసాద్ రావు,వెంకట సుబ్బారావు,శ్రీనివాసరావు, కొరటాల వంశీకృష్ణ, మద్దినేని జయరామకృష్ణ పోపూరి సుబ్బారావు పెరవల్లి సాంబశివరావు పెరవల్లి కళ్యాణ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న కైతేపల్లి

విశాలాంధ్ర - వేమూరు : నియోజక వర్గానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,గ్రేస్ ఫౌండేషన్ చైర్మన్ కైతేపల్లి షాలెం రాజు శనివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఏఐసీసీ సభ్యులు జెడి శీలం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంట అంజి బాబు నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ తాడికొండ వెంకటేశ్వరరావుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.నియోజకవర్గంలోని పల్లికోన గ్రామానికి చెందిన షాలెంరాజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో క్రియాశీలకంగా ఉంటూ మంత్రి మెరుగు నాగార్జున సన్నిహితంగా మెలిగేవారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పార్టీ అభ్యర్థిత్వం కోసం తీవ్ర ప్రయత్నాలు చేశారు. అధిష్ఠానం పార్టీ టికెట్ మరొకరికి కేటాయించడంతో మనస్థాపానికి గురైనట్లు తెలిసింది.తను నియోజకవర్గ నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా నైనా పోటీ చేస్తానని ప్రకటించిన షాలెంరాజు కాంగ్రెస్ పార్టీలోకి షర్మిల రాకతో కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు విలేకరులకు తెలియజే శారు.అందులో భాగంగానే తన అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వివరించారు.

## నవరత్నాల పేరుతో నయవంచన

విశాలాంధ్ర - బల్లికురవ : వైకాపా ప్రభుత్వం నవరత్నాల పేరుతో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తానని చెప్పి అధికారం చేపట్టాక అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు.శనివారం మార్టూరు మండలం జొంతాళి క్యాంపు కార్యాలయంలో మండల కేంద్రమైన బల్లికురవ, కొండాయ పాలెం గ్రామాల బూత్ ఏజెంట్లు, పేజి నేస్తం సభ్యులతో గొట్టిపాటి రవికుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. భవిష్యత్తుకు గ్యారెంటీ నమోదు,ఓటరు జాబితాపట్ల అప్రమత్తత,ఇంటింటికి వెళ్లి తెదేపా మినీ మేనిఫెస్టో పథకాలను ప్రజలకు వివరించేలా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని నేతలకు సూచించారు.ఈ సందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ గతంలో చంద్రబాబు ఎస్సీ,ఎస్టీ, బీసీలకు అమలు చేసిన 130కిపైగా సంక్షేమ పథకాల్ని వైకాపా రద్దు చేసిందని మండిపడ్డారు. అందరి భవిష్యత్తు కోసం వైసీపిని ఇంటికి సాగనంపి రాష్ట్రానికి తెలుగుదేశం, జనసేనపార్టీల కూటమితో స్వర్ణయుగం తీసుకు వచ్చేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.

## దురాక్రమణదారులను అరికట్టండి

**- జూలియన్**

విశాలాంధ్ర - చీరాల : జేసీ కోర్టులో వివాదంలో ఉన్న భూమిలో రాత్రి సమయంలో దురాక్రమణదారులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మాచవరపు జూలియన్ అన్నారు.శనివారం చీరాల అంబేద్కర్ భవన్‌లో ఈపురుపాలెం రెవెన్యూ సర్వే నంబర్ 76/11లో దళితులకు చెందిన భూమిని కొందరు బీసీలు దౌర్జన్యంగా ఆక్రమించుకొని దళితుడైన దేవరపల్లి సురేష్‌ను తన భూమిలోకి రానియ్యకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు.ఈ వివాదం జేసీ కోర్టుకు వెళ్లిందని జేసీ కోర్టులో ఉండగా దురాక్రమణదారులు అర్ధరాత్రి కట్టడాలు చేపట్టారని అడిగిన సురేష్ పై దాడికి వచ్చారని ఇప్పటికైనా అధికారులు స్పందించి దురాక్రమణదారులను కట్టడి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో దిలీప్, బాషా,రమేష్,పేతురు,సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరి ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : తెలుగు సంప్రదాయాలలో భాగంగా వస్తున్న సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతిని తీసుకరాగలదని మాజీ ఎమ్మెల్యే, వైసీపి నాయకులు కదిరి బాబురావు అన్నారు. పాడి పంటలకు ఎటువంటి లోటు లేకుండా సస్యశ్యామలంగా రైతులందరూ సుభిక్షంగా ఉంటూ మరెన్నో ఇలాంటి ఆనందోత్సవాలను జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కనిగిరి నియోజకవర్గం ప్రజలకు మాజీ ఎమ్మెల్యే, వైసీపి నాయ కులు కదిరి బాబురావు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. భోగి భోగ భాగ్యాలను, సంక్రాంతి సుఖ సంతోషాలను, కనుమ కమనీయమైన అనుభూతులను అందించాలని అవి మీ జీవితాల్లో వెల్లి విరియాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : నిజాలను నిర్భయంగా రాసే పత్రిక విశాలాంధ్ర అని పామూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం రామనాయక్ అన్నారు. శనివారం పామూరు సర్కిల్ కార్యాలయంలో 2024 నూతన విశాలాంధ్ర క్యాలెండర్‌ను సీఐ ఎం రామనాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా విశాలాంధ్ర 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రజల సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆకుల మోహన్‌రావు, వజ్రాల సుబ్బారావు, విశాలాంధ్ర విలేకరులు సంగిశెట్టి వీరయ్య నాయుడు, ఇర్రి హజరత్‌రెడ్డి పాల్గొన్నారు.

## నేడు కనుమల్లో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

విశాలాంధ్ర-సింగరాయకొండ : సింగరాయకొండ మండలంలోని కనుమల్లో నేడు అంబేద్కర్ కాంచన విగ్రహం ఆవిష్కరణ జరుగుతుందని జై భీమ్ జాతీయ అధ్యక్షులు అంబటి కొండలరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైకోర్టు జడ్జి మన్మథరావు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ విజయవాడ మోకా సత్యబాబు పాల్గొంటారని సింగరాయకొండలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం నుండి బైక్ ర్యాలీ ప్రారంభమై బహుజన సమూహం బారీగా పాల్గొని ర్యాలీ జయప్రదం చేయాలని కోరారు. అలాగే భీమ్ భూమి కనమళ్ళలో జరిగే అంబేద్కర్ విగ్రహం మహోత్సవంను జయప్రదం చేయాలని జై భీమ్ పీపుల్స్ జేఏసీ నాయకులు అంబటి కొండలరావు కోరారు.

## బ్యాడ్మింటన్ విజేతలకు బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర-సింగరాయకొండ : బాలయోగి నగర్ సెటిల్ గ్రూప్ వారి ఆధ్వర్యంలో శనివారం సింగరాయకొండ మండల స్థాయి బ్యాడ్మింటన్ డబుల్స్ టోర్నమెంట్ స్థానిక సింగరాయకొండ జూనియర్ కాలేజీ ఇండోర్ స్టేడియం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. టోర్నమెంట్‌లో విజేతలకు నగదు బహుమతితోపాటు ట్రోఫీలు అందజేయడం జరిగింది. మొదటి బహుమతిగా 5000 మరియు ట్రోఫీ రెండవ బహుమతిగా 3000 మరియు ట్రోఫీ మూడవ బహుమతిగా 2000 మరియు ట్రోఫీ టోర్నమెంట్ నందు మొదటి విజేతలుగా గోపి శ్రీను రెండవ విజేతగా హేమంత్ కాలేషా మూడో బహుమతిగా విజేతలుగా సుల్తాన్ మస్తాన్ గెలుపొందారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు మరియు బాలయోగి నగర్ షటిల్ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బందికి సంక్రాంతి శుభాకాంక్షలు

### -జిల్లా ఎస్పీ మల్లికగర్గ్

విశాలాంధ్ర-ఒంగోలు: జిల్లా పోలీస్ సిబ్బందికి , ప్రజలకు ప్రకాశం జిల్లా ఎస్పీ మల్లికగర్గ్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేసినారు. భోగి భోగభాగ్యాలను, సంక్రాంతి సుఖసంతోషాలను,కనుమ కమ్మని కనువిందులను అందించాలని, సంక్రాంతి పండుగను సుహృద్భావ వాతావరణంలో తెలుగు సంస్కృతి సాంప్రదాయాల మేల వింపుతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల నడుమ జరుపుకోవాలన్నారు.

## వైభవంగా తిరుమంజన సేవ

విశాలాంధ్ర-ఒంగోలు: చీమకుర్తి కాందూరి వారి అగ్రహారం లో వేంచేసి ఉన్న ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలోమాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతుల ఆధ్వర్యంలో ధనుర్మాస మహోత్సవ తిరుమంజనం సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు.అగ్రహారం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో డిసెంబర్ 17 నుండి ఈ నెల 15 వ తేదీ వరకు నిర్వహిస్తున్న ధనుర్మాస మహోత్సవ శ్రీ గోదాదేవి తిరుప్పావై వ్రత మహోత్సవం సందర్భంగా శనివారం స్వామి వారికి కైంకర్య పోషకులు మాజీమంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మీ పద్మావతి దంపతులు,టీటీడీ బోర్డు సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ దంపతులు ఆధ్వర్యంలో స్వామి వారికి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

# ఆపన్నులకు అండగా డిబిఆర్‌సి : దేవకుమార్

విశాలాంధ్ర - చీరాల : డిసెంబర్‌లో సంభవించిన మిచాంగ్ తుఫాను నేపథ్యంలో ఈదురు గాలులకు ఇళ్లపై పట్టలు ఎగిరిపోయి, ఇళ్లల్లోకి వర్షపు నీరు వచ్చి తీవ్ర ఇబ్బందుల పాలైన అభాగ్యులకు సహాయంగా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డి.బి.ఆర్.సి) ఆధ్వర్యంలో పట్టణంలో విఠల్ నగర్,రోశయ్య కాలనీ, ఈపురుపాలెం ప్రాంతాలలో ఎంపిక చేసిన 100 కుటుంబాలకు ఇంటికి 4000 చొప్పున నగదు బదిలీ బ్యాంకు ఖాతాల ద్వారా జమ చేయడం జరిగింది అని డిబిఆర్‌సి ఎగ్జిక్యూటివ్ సెక్రెటరీ అల్లాడి దేవకుమార్ అన్నారు.శనివారం విఠల్ నగర్‌లో స్మశానాల వద్ద నివసించే (వేస్ట్ పిక్కర్లు) డిబిఆర్‌సి ఏరియా కో-ఆర్డినేటర్ వి.భగవాన్‌దాస్ అధ్యక్షతన నగదు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో దేవకుమార్ మాట్లాడుతూ

మిచాంగ్ తుఫాన్ తీర ప్రాంతాలలో వారిని కష్టాల పాలు చేసిందని వేస్ట్ పిక్కర్లు,సంచార జాతులు అణగారిన వర్గాల ప్రజలు మరింత ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు.తుఫాన్ సమయంలో డిబిఆర్‌సి ప్రతినిధులు వారికి తోడుగా ఉండి సహాయక శిబిరాలకు తరలించడం,ప్రభుత్వము నుండి సాయం అందించడం వంటి కార్యక్రమాలలో భాగస్వామ్యం అయ్యారని తెలిపారు.తమ సంస్థ తరఫున నేడు ఎంపిక చేసిన లబ్ధిదారులకు నేరుగా బ్యాంక్ అకౌంట్ల ద్వారా నగదు బదిలీ చేయడం జరిగిందన్నారు.చీరాల బాపట్ల ప్రాంతాల లో ఎంపిక చేసిన 350 కుటుంబాలకు ఈ నగదు బదిలీ చేయడం జరుగుతుందన్నారు.డిబిఆర్‌సి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో పనిచేస్తుందని ప్రజలందరికీ సమానమైన హక్కులు ఉండాలని కాంక్షిస్తుందని తెలిపారు.ఈ నగదు బదిలీ కార్యక్రమానికి తమకు తోడ్పాటుని అందించిన క్రిస్టియన్ ఎయిడ్ వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దళిత గిరిజన బడ్జెట్ వాచ్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బి.రమణమూర్తి,డిబిఆర్సి రీజినల్ కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, ఏరియా కో-ఆర్డినేటర్లు పి.వీరయ్య,శ్రీలత,ధనరాజ్,కాలనీ పెద్దలు జానీ భాష,వంశీ,వీరన్,సురేష్, మణి, విజయ్,ఏకలక్ష్మి, కావేరి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ క్రీడ ఆ కులాలదేనా..?

### - సదస్సులో సతీష్ చంద్ర

విశాలాంధ్ర-ఒంగోలు: బ్లూవింగ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాలలోమూడు ముక్కలాట.రాజకీయ క్రీడ ఆ కులాలదేనా...? అనే అంశముపై పొలిటికల్ వర్క్‌షాప్ నిర్వహించడం జరిగింది. ఉద్యమ రాజకీయాల నుండి బహుజనులు అధికార రాజకీయాల వైపు ప్రయాణము చేయాలని బ్లూ వింగ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక మల్లయ్య లింగయ్య భవన్ లో శనివారం జరిగిన పొలిటికల్ వర్క్ షాప్ లో ప్రఖ్యాత వక్త, రాజకీయ విశ్లేషకులు, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పొలిటికల్ లీడర్షిప్ వ్యవస్థాపకులు సతీష్ చంద్ర ప్రసంగించారు. అధికార రాజ కీయాలలో బహుజనులు తమ వాటా పొందడానికి తగిన ప్రయత్నాలు చేయాలని సూచించారు. నేటి కార్పోరేట్ రాజకీయాల లో దళిత బహుజన అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారిందని తెలియజేశారు. మొదటి సెషన్ లో మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో బహుజనులు అగ్ర కులాల ఆడే రాజ కీయ క్రీడ లో పావులుగా వాడ బడుతున్నారో అని తెలియ చేశారు.

అంబేద్కర్ కాలం నుండి కాన్షీరాం కాలం వరకు సాధించిన రాజకీయ ఫలితాల పై విశ్లేషణ చేసి ఇప్పటి పరిస్థితుల లో ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనారిటీలు సంఘ టిత శక్తి గా ఏర్పడి రాజకీయ శక్తి గా ఎలా ఎదగాలో పలు సూచనలు చేశారు. సాయంత్రం మూడు గంటల నుండి జరిగిన రెండవ సెషన్లో తెలుగు రాష్ట్రాల్లో బహుజన రాజకీయ వేదికలు ఎలా ఉండాలి అన్న అంశము పై సతీష్ చందర్ ప్రసం గించడం జరిగింది. బ్లూవింగ్స్ ఫౌండేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ పులి. మల్లి కార్జునరావు మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాలలో అంబేద్కర్ కాన్షిరాం సూచించిన మార్గాల ద్వారా రాజకీయ శక్తిగా ఎదగాలని సూచించారు. బ్లూ వింగ్స్ ఫౌండేషన్ చీఫ్ అడ్వైజర్ శివరామకృష్ణ బ్లూవింగ్స్ ఫౌండేషన్ యొక్క లక్ష్యాలను వివరించడం జరిగింది.

# సీఎం జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి

### అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పానెం హనిమిరెడ్డి

విశాలాంధ్ర - బల్లికురవ : పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందాలన్నా రాష్ట్రం అభివృద్ధి జరగాలన్న సీఎం జగన్ మోహన్‌రెడ్డి తోనే సాధ్యమని అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పానెం హనిమిరెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని వెలమవారిపాలెం, కొత్తూరు గ్రామాలలో పల్లె పల్లెకు హనిమిరెడ్డి అన్న కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హనిమిరెడ్డి పాల్గొని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ

అందిస్తున్న సంక్షేమ పథకాల తీరును అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షులు కల్లి ఆంజనేయ ప్రసాద్ రెడ్డి,కట్ట సుధాకర్,ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, జేసీఎస్ మండల కన్వీనర్ టి. నరేష్, వైస్ ఎంపీపీ ఇప్పల సుబ్బారెడ్డి,సర్పంచి నూనె ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

## 16న రాష్ట్రస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-మద్దిపాడు : మండలంలోని గుండ్ల సముద్రం గ్రామంలో సంక్రాంతి. సందర్భంగా 16తేదిన రాష్ట్ర స్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు జరుగుతాయని నిర్వాహకులు ఎంపీపీ జిల్లా సంఘ అధ్యక్షులు ఎంపీపీ వాకా వెంకటరెడ్డి తెలిపారు. గుండ్ల సముద్రం నివాసి ప్రముఖ పారిశ్రామికవేత్త స్పేస్ విజన్ అథారిటీ అధ్యక్షులు తుమాటి నరసింహారెడ్డి ఆర్థిక సహాయంతో ఈ పోటీలు జరుగుతున్నట్లుగా ఆయన తెలిపారు. ఈ పోటీలలో విజేతలైన ఎడ్లకు ప్రథమ బహుమతి లక్ష, ద్వితీయ బహుమతి రూ. 90000, తృతీయ బహుమతి రూ. 80000, నాల్గవో బహుమతి రూ. 70000 ఉంటాయని తెలిపారు.

## అక్రమ మద్యం తీసుకొస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ఇతర రాష్ట్రాలైన కర్నాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల నుంచి అక్రమ మద్యం తీసుకొస్తే నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పామూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం రామనాయక్ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కర్ణాటక నుంచి అక్రమ మద్యం తెస్తారని సమాచారం అందడంతో శనివారం ఉదయం సీఎస్‌పురం మండలం లోని అంబవరం కొత్తపల్లి వద్ద బస్సులను, కార్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ రామానాయక్ మాట్లాడుతూ బస్సుల్లో వాహనాల్లో ఇతర రాష్ట్రాల నుంచి మద్యం, తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చ రించారు. ఆయనతో పాటు ఎస్ఐ అనిల్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ఒంగోలు: ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ప్రకాశం జిల్లా ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు పత్రికా ప్రకటన ద్వారా భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏపి ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా శేషుకుమార్

విశాలాంధ్ర-ఒంగోలు: ఒంగోలు ఎంపీపీ భవనంలో ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యుల సమావేశం జరిగినది. ఈ సమావేశంలో ప్రస్తుత అధ్యక్షురాలు కే మల్లేశ్వరి పదవీకాలం రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆమెను సభ్యులందరూ ఘనంగా సన్మానించారు.తదనానంతరము, 2024 సంవత్సరానికి నూతన అధ్యక్షులుగా పి శేష్ కుమార్ ని అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం రాష్ట్ర కన్వీనర్ మేకపాటి మాల్యాద్రి నూతన అధ్యక్షులచే పదవీ ప్రమాణం స్వీకారం చేయించారు. ఆ తరువాత సభ్యులందరూ అధ్యక్షుల వారికి అభినందనలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ మేకపాటి మాల్యాద్రి, బొడ్డు శ్రీనివాసరావు, కళాంజలి సుబ్బారావు ఎస్ ప్రతాప్, గోరంట్ల వెంకటరావు, ఎస్.కె ఉమెన్ భాష, జె ఏడుకొండలు ప్రకాశం వాణి కొండలరావు కే జమదగ్ని భారత్ టుడే హరి, ఎం రామకృష్ణ, వేమూరి హరిబాబు, మన తెలుగు తల్లి ఆంజనేయులు, గద్దల శివాజీ, మక్కెన గోపి, కోరుకొండ సుబ్బారావు, ఏ అశోక్ తదితరులు పాల్గొని నూతన అధ్యక్షుల కి అభినందనలు తెలిపారు.